# Basant Annexure - 2011 బసంత్ పంచమి అనుబంధ సంచిక

బసంత్ పంచమి ఆధ్యాత్మిక భాండార్ మరియు ఉచిత ధ్యాన శిక్షణ కార్యక్రమాలు విజయనగరం, శ్రీకాకుళం ప్రాంతాల అభ్యాసీలు (సాధకులు) కొరకు బొబ్బిలిలో తేది 6,7,8 ఫిబ్రవరి 2011, టి.టి.డి. కళ్యాణమండపంలో జరుపబడినది. ఫిబ్రవరి 5 శనివారం సాయంత్రానికి ఆయాప్రాంతాల అభ్యాసీలు బొబ్బిలి చేరుకున్నారు. (పార్వతీపురం, సాలూరు, గజపతినగరం, విజయనగరం, గరివిడి, చీపురుపల్లి, రాజాం, శ్రీకాకుళం) సాయంత్రం 7.30 గం॥లకు సత్సంగ్ కార్యక్రమాలకు ఉపక్రమించడం జరిగినది.

ఫిబ్రవరి 6 (ఆదివారం) **రాజా శ్రీ రావు వెంకట సుజయ్‌కృష్ణ రంగారావు బహద్దూర్ గారి** ద్వారా "ఆధ్యాత్మిక భాండార్" కార్యక్రమం మరియు సత్‌పత్ బసంత్ పంచమి ప్రత్యేక సంచిక విడుదల చేయబడినవి.

*(Contd. to Page No.2)*

Exclusively for the benefit of Abhyasis from the districts of Vizianagaram and Srikakulam, Basant Panchami Inaugural Function, Spiritual Bhandar and free meditation training camps have been conducted at Bobbili on the 6th, 7th, 8th of February, 2011 at TTD function hall. All the abhyasis from the surrounding areas like Garividi, Parvathipuram, Gajapathinagaram, Vizianagaram etc. reached Bobbili on the evening of 5th (Saturday) Feb for initiating the Basant Panchami Satsang's at 7.30 pm.

*(Contd. to Page No.2)*




THE DIAS OF THE SPIRITUAL BHANDAR




SRI S.R. MURTHY NARRATING THE IMPORTANCE OF BASANT



SRI S.R. MURTHY PRESIDING THE FUNCTION



RAJA SRI SUJAY KRISHNA RANGARAO GARU ADDRESSNG THE MEETING



RAJA SRI SUJAY KRISHNA RANGARAO GARU RELEASING THE MAGAZINE
ON THE DIAS SRI VARMA & SRI LAKSHMANA RAO AND SRI M. RAMESH



SRI S.R. MURTHY FELICITATING
RAJA SRI SUJAY KRISHNA RANGARAO GARU WITH THE MOMENTO

*(Contd. from Page No.1)* సభ్యాధ్యక్షులు శ్రీ ఎస్.ఆర్.మూర్తి గారు సాదరంగా ఎం.ఎల్.ఎ శ్రీ సుజయకృష్ణ రంగారావుగారిని వైదికపైకి ఆహ్వానించగా కమిటీ అధ్యక్షులు శ్రీ వడ్డాది లక్ష్మణరావుగారు, శ్రీ వర్మగార్లు వారిని పూలమాలాకృతులు గావించారు. సభను ఉద్దేశించి శ్రీ మూర్తిగారు ధ్యానం మానవాళిని పశుప్రవృత్తి నుండి మానవత్వంలోని, ఆపై దైవత్వంవైపు నడిపించగలిగే ఏకైక మార్గమని, మానవుని అజ్ఞానం నుండి జ్ఞానంవైపు ఆ తరువాత సత్యంవైపు నడిపించగల శక్తి ఒక్క (అంతఃముఖం) ధ్యానానికి మాత్రమే గలదని, ఆ ధ్యానం ప్రాణాహిత సహిత ధ్యానం అయి ఉండాలని, అది బాబూజీ ప్రసాదించిన సహజమార్గం ద్వారానే సాధ్యమని తెలిపారు. భగవంతుడు గాలి, నీరు, వెలుతురు మనకు విరివిగా అందిస్తే, మహానుభావులైన మానవులు అనాదిగా ధ్యానం, విద్య, వైద్యం, న్యాయాన్ని ఉచితంగా, విరివిగా అందించేవారు. ఆ కోవకు చెందిన వారే **బొబ్బిలి రాజవంశపు రాజా శ్రీ రావు వెంకట శ్వేతా చలపతి రామకృష్ణ రంగారావు బహద్దూర్ గారు. విద్యకు పెద్దపీట వేసారు.** దానిని వారి మనుమలం గారైనశ్రీ సుజయకృష్ణ రంగారావుగారు ఎంతో ఉన్నత శిఖరాలకు చేర్చే ప్రయత్నం గట్టిగా చేపట్టారు. అంతేకాక, ఒక ఎంఎల్ఏగా అందరికీ ఆదర్శంగా, ప్రజల కష్ట సుఖాలను దగ్గరగా గమనిస్తూ, అన్ని విధాలా వారి స్థితిగతులను భాగు చేయడం, అతని ఉన్నత మానవతా విలువలను తెలియచేస్తుంది, అందుకు వారు సదా అభినందనీయులని, సహజమార్గ ధ్యానం మనిషి వ్యక్తిత్వ వికాసం గావించి వారి ప్రవృత్తులను మార్చి మంచివానిగా, ఆపై మహానుభావునిగా మార్చగలదని, సహజమార్గ ధ్యానం బొబ్బిలిలో ఇపుడు చాలా మందికి అటువంటి అవకాశాన్ని శ్రీ రాజాగారి ఆధ్వర్యంలో శ్రీ రాజా ఆర్ఎస్ఆర్కె రంగారావు కాలేజీలో ప్రతి ఆదివారం లభిస్తుందని మనిషి వ్యక్తిత్వంలో మార్పు తేలేని సాధనలు, సంస్థలు, వాటిని అనుసరించేవారు ఈ విషయాన్ని చాలా లోతుగా ఆలోచించాలని అన్నారు.

రాజా శ్రీ సుజయకృష్ణ రంగారావుగారు మాట్లాడుతూ ఇటీవలన తనకు బొబ్బిలిలో ఈ ధ్యానం చేస్తున్న వారితో దగ్గర పరిచయం ఉన్నందున దీని మంచి ప్రభావాన్ని గురించి తెలుసు కున్నానని, సమాజంలో మంచి వ్యక్తుల అవసరం ఎంతైనా ఉందన్నారు. మారాలనే బలమైన కోరిక ఉండాలని, మంచి వ్యక్తిత్వం, ఆరోగ్యం గల సమాజాన్ని తాను కాంక్షిస్తున్నట్లు తెలిపారు. నిర్వాహకులను అభినందించారు. తదుపరి రాజా శ్రీ సుజయకృష్ణ రంగారావుగారిని జ్ఞాపికతో సాంప్రదాయ కండువాతో సత్కరించారు. బొబ్బిలి మా మిషన్ సెంటర్ ఇన్‌చార్జ్ డాక్టర్ శ్రీ ఎస్. గోవిందరావుగారు (డైరెక్టర్ ఆఫ్ శ్రీ రాజా ఆర్.ఎస్.ఆర్.కె. రంగారావు కాలేజ్) వారి సతీమణి శ్రీమతి ఉషశ్రీ (అభ్యాసీ) తమ అభ్యాసీలతో ఈ కార్యక్రమాన్ని ఇంత దిగ్విజయంగా ప్రారంభించి, నడిపిస్తున్నందుకు శ్రీ మూర్తిగారు అభినందించారు. ముఖ్యంగా శ్రీ ఎం.రమేష్ మరియు శ్రీమతి సునీతాసింగ్ నిరంతర కృషి బొబ్బిలిలో ఈ సహజమార్గ రాజయోగ ధ్యానం ఇంతై, అంతై, అన్నట్లుగా 70 మంది అభ్యాసీలను, కార్యకర్తలను అందించడమే కాక, మంచి క్రమశిక్షణతో అభ్యాసీలు ఈ బృహత్తర కార్యక్రమానికి పూనుకున్నారు. అందుకు శ్రీ ఎస్.ఆర్.మూర్తిగారు నిస్వార్ధంగా సేవ చేసే అభ్యాసీలకు ఇచ్చే సర్వీస్ మెమొంటోను శ్రీ ఎం.రమేష్‌కు అందించి, అభినందించడమే కాకుండా, క్రొత్తగా స్థాపించిన పార్వతీపురం, సాలూరు, గజపతినగరం, విజయనగరం సెంటర్ల అభివృద్ధికి శ్రీ ఎం.రమేష్ & శ్రీమతి సునీతాసింగ్ అవిశ్రాంత కృషిని గుర్తు చేసారు. సభను శ్రీమతి బాలభారతి స్వాగత వదనాలతో ప్రారంభించి, శ్రీ రమేష్ ధన్యవాదాలతో ముగించారు.

---

*(Contd. from Page No.1)* On Feb 6th, the special edition copy of Sathpath pertaining to Basant Panchami was released and also the spiritual Bhandar was inaugurated by the **Raja Sri Rao Venkata Sujay Krishna Ranga Rao Bahadur.** The function was presided by sri S.R. Murthy who invited Sri Sujay Krishna garu, MLA to grace the dias and was subsequently garlanded and felicitated by the committee presidents Sri Vaddadhi Lakshmana Rao garu and Sri Varma garu.

Later, addressing the gathering, Sri S.R. Murthy made it clear that the Sahaj Marg way of Meditation is the only path that can deliver man from his ignorance and give him wisdom and finally realise the ultimate reality and this is the only way which can make man devoid of his animal instincts and take him to a higher place & eventally to Divinity. This is possible only through (Antarmukh) **Meditation aided by Pranahuthi which is bestored upon by Babuji through Sahaj Marg.** God has gifted us air, water, light in abundance. In the same way since times immorial great persons used to shower the people with abundence of Education, spirituality, hospitality and justice, belonging to the same line of such great personalities is the descendent of Bobbili Raja dynasty.

**Raja Sri Rao Venkata Swetha Chalapathi Rama Krishna Rangarao Bahaddur garu, who has laid at strong foundation for education to reach the common man and his grand son Raja Sri sujaya Krihsna Ranga Rao garu is taking it to the new heights** and he also an

*(Contd. to Page No.5)*

# వార్తా పత్రికల సమాహారం

సూర్య సోమవారం 7 ఫిబ్రవరి 2011 విజయనగరం 7

## రాజయోగ ధ్యానం ద్వారా ధార్మిక శక్తి

### ఎమ్మెల్యే సుజయకృష్ణరంగారావు

**బొబ్బిలి,మేజర్‌న్యూస్:** సహజమార్గ రాజయోగ ధ్యానం వలన ధార్మికశక్తి సొంతమవుతుందని, మనుషుల్లోని శారీరక, మానసిక రుగ్మతలతో పాటు చైతన్యవంతులుగా మారుతారని ఎమ్మెల్యే ఆర్‌వి సుజయ క్రిష్ణరంగారావు అన్నారు. ఆదివారం స్థానిక టిటిడి కళ్యాణమండపంలో రామచంద్రమిషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన బసంత్ పంచమివేడుకలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. మూడు రోజులపాటు జరిగే ఈవేడుకల్లో దివ్యగురువులైన శ్రీరాంచంద్రజీమహరాజ్ (బాబూజీ) మానవాళికందించిన దివ్యవరమైన సహజరాజయోగధ్యాన సాధన జరగుతుందన్నారు. ధ్యానం ఆధ్యాత్మికతకు పునాదని బాబూజి ప్రవచించారని ధ్యానశక్తి వల్ల సమస్తం సమకూరుతుందని స్వామి వివేకానందుడు స్పష్టంచేసారన్నారు. నిర్వాహకులు ఎస్ఆర్‌మూర్తి మాట్లాడుతూ ఈ ధ్యాన పద్ధతి వలన ప్రాణాహుతి అనే దివ్యశక్తి సహాయంతో మనలోని పశుప్రవృత్తులను పారద్రోలి స్వచ్ఛమైన మనిషిగా మారుస్తుందన్నారు. దీనిని రుషి పతంజలి యోగశాస్త్రంగా గ్రంధస్థం చేసారన్నారు. సహజమార్గ ధ్యాన పద్ధతి గత వందేళ్లుకుపైగా దేశ, విదేశాల్లో మానవాళికి సాక్షాత్కార మార్గంవైపు నడిపిస్తుందన్నారు. జాతి, కుల మత, పేద, ధనిక వివక్షతలేవి దీనికంటవని ఉచితంగా మానవాళికి అందించే పవిత్ర ఆశయంతో రామచంద్రా మిషన్ పనిచేస్తుందని చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు జ్ఞాపికను అందజేసారు. కార్యక్రమంలో రామచంద్రా మిషన్ నిర్వాహంకులతో పాటు రాజగురువులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేకు జ్ఞాపికను అందజేస్తున్న నిర్వాహకులు




కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆర్‌వి సుజయకృష్ణరంగారావు

ఆంధ్రజ్యోతి

## ఆధ్యాత్మికతకు పునాదే ధ్యానం: ఎమ్మెల్యే రంగారావు

బొబ్బిలి,ఫిబ్రవరి6(ఆన్‌లైన్):సృష్టిలో ఆధ్యాత్మికతకన్నా ముందే ధ్యానం ఏర్పడిందని ఎమ్మెల్యే ఆర్వీఎస్‌కె రంగారావు అన్నారు. ఆదివారం ఇక్కడి టీటీడీ కళ్యాణ మండపంలో శ్రీరామ చంద్రమిషన్ ఆధ్వర్యంలో బసంత్ పంచమి వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ రామ చంద్ర మిషన్ ఆధ్వర్యంలో అందరికీ అనువుగా ఉండే ధ్యాన కార్యక్రమాలను నిర్వహించడం విశేషమన్నారు. దీని ద్వారా కేవలం ఆధ్యాత్మికతే కాకుండా శరీరారోగ్యాన్ని కూడా కాపాడుకునే అవకాశం ఉందన్నారు.

దీనిని ప్రతి ఒక్కరూ అనుసరించాల్సి ఉందన్నారు.నిర్వాహకులు ఎస్సార్ మూర్తి మాట్లాడుతూ ఉదయం ధ్యానం, సాయంత్రం నిర్మలీకరణ వంటి కార్యక్రమాల తో జీవితాన్ని ప్రశాంత వాతావరణం లో గడపవచ్చన్నారు. ప్రాణాహుతి ధ్యానాన్ని ఎంతో పవిత్రంగా నిర్వహించవచ్చన్నారు. కార్యక్రమానికి పట్టణానికి చెందిన పలువురు ప్రముఖు లు హాజరయ్యారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రంగారావు, హాజరైన ప్రజలు

సాక్షి బొబ్బిలి విజయనగరం | సోమవారం | ఫిబ్రవరి | 7 | 2011 3 www.sakshi.com

## ఆధ్యాత్మిక చింతన అవసరం

### రామచంద్ర మిషన్ వేడుకల్లో ఎమ్మెల్యే ఆర్.వి.సుజయ్‌కృష్ణ రంగారావు

**బొబ్బిలి రూరల్, న్యూస్‌లైన్:**

ప్రస్తుత పరిస్థితుల్లో మనుషులందరికీ ఆధ్యాత్మిక చింతన అవసరమని ఎమ్మెల్యే ఆర్.వి.సుజయ్‌కృష్ణ రంగారావు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక టీటీడీ కల్యాణ మంటపంలో శ్రీరామచంద్ర మిషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వసంత పంచమి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్య గురువులైన శ్రీరామ చంద్రజీ మహరాజ్ (బాబూజీ)మానవాళికి అందించిన దివ్య వరం సహజమార్గ రాజయోగ ధ్యానమని పేర్కొన్నారు. ఆయన అందించిన ధ్యాన సంపద మానవాళికి ఎంతో ఉపయోగపడుతోందని కితాబిచ్చారు. పతంజలి యోగశాస్త్రం, ధ్యాన పద్ధతులను శ్రీరామ చంద్ర మిషన్ [redacted] [redacted].ఎస్.ఆర్. మూర్తి భక్తులకు వివరించారు. ధ్యానంతో శారీరక, మానసిక వ్యాధులు, రుగ్మతలు దూరమవుతాయని ఆయన పేర్కొన్నారు. సహజ మార్గ ధ్యాన పద్ధతి ద్వారా వందేళ్లకు పైగా పలు దేశాల్లో మానవాళిని సాక్షాత్కార మార్గం వైపు సంస్థ నడిపిస్తోందని అన్నారు. బుద్ధుడు, శ్రీకృష్ణుడు, రామకృష్ణ పరమహంస సందేశాలను ఆర్గనైజింగ్ చైర్మన్ వి.లక్ష్మణరావు వినిపించారు. ఆధ్యాత్మిక చింతనతో మానసికోల్లాసం సాధ్యపడుతుందని అన్నారు. కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.

**ధ్యానంతో మానసిక ప్రశాంతత**

ధ్యానంతో మనిషికి మానసికి ప్రశాంతత

సోమవారం 7 ఫిబ్రవరి 2011 ఈనాడు

## ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యం : ఎమ్మెల్యే

బొబ్బిలి సాంస్కృతికం :శ్రీరామ చంద్రమిషన్ జాతీయ, అంతర్జాతీయ స్థాయి ప్రశంసలు పొందిన చక్కని ధ్యాన శిక్షణ సంస్థ అని ఎమ్మెల్యే ఆర్.వి. సుజయ్ కృష్ణ రంగారావు స్పష్టం చేశారు. శ్రీరామ చంద్ర మిషన్ ప్రతినిధి ఎస్.ఆర్. మూర్తి ఆదివారం స్థానిక తిరుమల తిరుపతి దేవస్థానం కల్యాణ మండపంలో 'వసంత పంచమి వేడుకలు-ఆధ్యాత్మిక భాండార్' అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే రంగారావు తొలుత ఆధ్యాత్మిక జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవజాతి ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ప్రకృతి సహజమైన ధ్యానం ద్వారా ఆరోగ్య పరిరక్షణ పొందవచ్చునని అంటూ రోగాలబారిన పడిన తర్వాత చికిత్స చేసుకునే కన్నా ముందుగానే ఆరోగ్య పరిరక్షణకు తేలికైన మార్గాలను ఆశ్రయించాలని అన్నారు. రామచంద్రామిషన్ సభ్యులు ఎస్.ఆర్.మూర్తి, వి.లక్ష్మణరావు, బి.ఎం.వర్మ, తదితరులు మాట్లాడుతూ శ్రీరామచంద్రామిషన్ ద్వారా జాతి, మత, కుల, ధనిక, పేద వివక్ష లేవీ లేని రీతిలో మానవాళికి ధ్యాన పద్ధతి ద్వారా ఆరోగ్య పరిరక్షణ పద్ధతులను వివరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో ధ్యాన అభ్యాసకులు హాజరయ్యారు.



ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే రంగారావు

## బొబ్బిలి పట్టణం - బాబూజీ సేవలో నా అనుభవం - శ్రీమతి ఈశ్వరి

బసంత్ పంచమి 2011 ఉచిత ధ్యాన శిక్షణకుగాను బొబ్బిలి పట్టణ ప్రజలకు కరపత్రాలు పంచే కార్యక్రమం 4&5 ఫిబ్రవరిన చేపట్టాము. విశాఖ, బొబ్బిలి అభ్యాసీలు స్త్రీలు, పురుషులు, యువతీయువకులు సుమారు 50 మంది ప్రారంభించాము. ఆ పట్టణంలో జరిగే ఒక మహత్తర కార్యక్రమానికి ఆ పురప్రజలను ఆహ్వానించడం ఒక సత్ సాంప్రదాయం కదా! చాలామంది కరపత్రాన్ని చూసి ఎంతో అభినందించారు. అందులో ఎందరో ఇలాంటి మిషన్, ధ్యానం బొబ్బిలిలో ప్రారంభించినందుకు ధన్యవాదాలు తెలుపగా, ఇలా ఇంటింటికి వచ్చి ఉచిత ధ్యానం గురించి చెప్పడాన్ని ఎండలో ఇంత శ్రమకు ఓర్చి సేవనందించడాన్ని ఎంతగానో అభినందించారు. కాని ఒక వ్యక్తి తాను 10 సం॥లు పైగానే అభ్యాసీనని, మిషన్‌లో ఇలాంటి ప్రచారం కూడదని, నిర్వాహకులను ఏకవచన ప్రయోగంతో సంభోదిస్తూ మేము స్త్రీలము, చదువుకున్న యువతులమని కూడా జ్ఞానం లేకుండా ఆవేశంగా, అసభ్యంగా మాట్లాడారు. ఇంతకు అతడు వెంకటరావని, అతని భార్య మిషన్‌లో పదవితోపాటు, బొబ్బిలి మున్సిపాలిటీలో పనిచేస్తుందని, ఆమెకు ఇతను వ్యవహారాలు చూస్తాడని, వీధిలో వారు చెప్పగా ఆశ్చర్యపోయాను. పైగా అతను మనలను చూసి ఇంకొకరు సంస్థలో చేరాలని బాబూజీగారన్నారని కూడా చెప్పారు. ఎంత విడ్డూరం... ఇలాంటి వారిని చూసి ఇంకొకరు ఎలా వస్తారు? మరో మాటలో చెప్పాలంటే పారిపోతారు. నిజంగా అతగాడు "అభ్యాసీయేనా?" బాబూజీ ప్రాణాహుతి మనిషిని పశుతత్వం నుండి (అవివేకం నుండి) మానవత్వంలోనికి (వివేకంవైపు) మరల్చగలదని అనుభవపూర్వకంగా తెలుసుకున్న దానిని, నేను ఒక సామాన్య గృహిణిని. మరి ఇతని సంగతేమిటి? వీరు ఏ కోవకు చెందినవారు? నడమంత్రపు సిరి గల మానవులను ప్రాణాహుతి మార్చలేదేమో! వీరు మారడానికి ఈ సాధనలో చేరలేదేమో! ప్రాపంచిక కోరికలు తీర్చుకోవడానికి వచ్చేరేమో! జీవితంలో ఇంత మంచి అవకాశాన్ని పోగొట్టుకోవడమే కాకుండా ఒక అద్భుతమైన సాధనకు, సంస్థకు, గురువుకు చెడ్డపేరు తెచ్చేటట్లుగా ఉంది. వీధిలో వీరి గురించి మరిన్ని వివరాలు తెలుసుకున్న తరువాత ఇలాంటి వారు వ్యక్తి పూజారులేకాని, గురువు, సంస్థ, సాధన అనే వాటికి ఎలాంటి విలువ ఈయరని, వీరిది స్వార్ధమే కాని, సాధన శూన్యమని తెలిసిపోయింది. నాతో వచ్చిన ఇంజనీరింగ్ విద్యార్థిని అతని మాటలను రికార్డు చేసింది. అతని ప్రవర్తనను చాలా సేపు భరించి, విసుగు చెందిన నేను ఇక నా మనోగతాన్ని గట్టిగానే చెప్పాను. నాతో వచ్చిన విద్యార్థిని ఫోనులో మా సార్‌తో ఈ విషయాలు మాట్లాడగలరా? అని ఫోన్ ఇచ్చింది. దానికి అతను వెనుకంజ వేసాడు. (డంబాలు పలికే వారు పిరికివారే కదా!) రేపు మీటింగ్‌కు వచ్చి మీరు మా సార్‌తో మాట్లాడమని చెప్పాం.

ఇటువంటి అసభ్య వ్యక్తుల గడప తొక్కినందుకు మేము చింతిస్తున్నామని అక్కడనుండి నిష్క్రమించాము. ఈ విషయం మిగిలిన వాలెంటీర్సుతో చెప్పగా, ఇలాంటి వ్యక్తులు ఒకరిద్దరు బజారులో ఉన్నారని, అంతేకాకుండా రామకృష్ణగారు అనే ఈ కోవకు చెందిన వ్యక్తే సాలూరులోమిషన్ అవగాహనా సదస్సు ఆపడానికి చాలా ప్రయత్నాలు చేసి, విఫలమయ్యాడని తెలుసుకున్నాం. సాయంత్రం వేదిక దగ్గరకు చేరిన మాకు శ్రీ ఎస్ఆర్‌మూర్తిగారు కనిపించగానే విషయం వివరించి, రికార్డు చేసినది వినిపించాం. అతగాడు ఈర్ష్య, ద్వేషంతో ఉన్నాడు, అతనికోసం బాబూజీని ప్రార్ధించండి అని చెప్పి, మూర్తిగారు నవ్వి వెళ్లిపోయారు. అపుడు నాతో వున్న ఇంజనీరింగ్ విద్యార్థిని "ఆంటీ! ఏనుగు వెళుతుంటే కుక్కలు మొరుగుతాయి, దీనిని మరచిపోండి" అని అన్నది. రాత్రి 8 గం॥లకు శ్రీమతి జయామూర్తిగారు సత్సంగ్ నిర్వహించారు. సత్సంగ్‌లో నేను బాబూజీని పై చెప్పబడిన అభ్యాసీల వంటివారికి సద్బుద్ధిని ప్రసాదించమని ప్రార్ధించాను.


(The above article will be published in English in the Next issue.)

వార్త | సోమవారం 7, ఫిబ్రవరి 2011 | విజయనగరం 11

### ధ్యానంతో ఉన్నతమైన వ్యక్తిత్వం: ఎమ్మెల్యే సుజయ్




కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే



హాజరైన అభ్యాసకులు

బొబ్బిలి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త


ధ్యానం చేసినవారికి ఉన్నతమైన వ్యక్తిత్వం, సంస్కారం, సమున్నత ఆలోచన గుణం సంక్రమిస్తాయని స్థానిక ఎమ్మెల్యే ఆర్‌వి సుజయ్‌కృష్ణరంగారావు అన్నారు. స్థానిక టిటిడి కళ్యాణమండపంలో శ్రీరామచంద్ర మిషన్ ఆధ్వర్యంలో మూడు రోజుల వసంత పంచమి ఉత్సవాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. ఈసందర్భంగా ముఖ్యఅతిధిగా హాజరైన ఎమ్మెల్యే సుజయ్ మాట్లాడుతూ బాబూజీ మహారాజ్ ప్రస్తుత సమాజానికి అత్యంతఅనివార్యమైన ధ్యాన ప్రక్రియను సులభశైలిలో అందించడం ఒక వరమని అన్నారు. ప్రాణాహుతి ప్రక్రియ ద్వారా సంస్కారవంతమైన సమాజ స్థాపనకు ఆయన అందించిన ఆధ్యాత్మిక సొత్తును మనమంతా పంచుకొని తీరాలని అన్నారు. గృహస్థులకు సైతం ఆధ్యాత్మికోన్నతి సాధించడంలో గల మెలకువలను ఆయన నేర్పుతూ కొత్త శకానికి నాంది పలికారన్నారు. బాబూజీ బోధనలను ఆకళింపు చేసుకొని ఆచరించాలని ఆయన కోరారు. ఎస్ఆర్‌మూర్తి మాట్లాడుతూ సహజమార్గ రాజయోగధ్యాన సాధనను దివ్య గురువులైన శ్రీరాంచంద్రజీ మహారాజ్(బాబూజీ) మానవాళికి అందించిన మహావరమని అన్నారు. ప్రాచీనకాలంనాటి ప్రాణాహుతి సహితా ధ్యానాన్ని ఆయన పునరుద్ధరించారన్నారు. ఉత్తరప్రదేశ్‌లోని షరుఖాబాద్ అనే గ్రామంలో 1873 ఫిబ్రవరి 2న వసంత పంచమినాడు ఈ ఆధ్యాత్మికతత్వనిధి అయిన బాబూజీ జన్మించారన్నారు. స్వామివివేకానంద ధ్యానశక్తి నీకు సమస్తం చేకూర్చగలదని ప్రవచించారని, పతంజలి యోగశాస్త్రం గ్రంధస్తం చేసినసంగతిని ఆయన ప్రస్తావించారు. ధ్యానం వలన శారీరక, మానసిక రుగ్మతలు పటాపంచలవుతాయని, చైతన్యవంతులుగా, ధార్మిక శక్తివంతులుగా తీర్చిదిద్దుతుందని అనుభవపూర్వకంగా అక్షరాలా రుజువైందన్నారు. జాతి, మత, కుల, ధనిక, పేద, వివక్షతకు తావులేకుండా ఉచితంగా మానవాళికి అందించే ఆశయంతో తమ సంస్థ పనిచేస్తుందన్నారు. బుద్ధుడు ప్రాణాహుతి ద్వారా అంగులీమాలను మార్చగా, శ్రీకృష్ణుడు అర్జునునికి గీతాసారాన్ని ప్రాణాహుతి ద్వారా అందించాడన్నారు. శ్రీరామకృష్ణపరమహంస నరేంద్రుడిని వివేకానందునిగా ప్రపంచానికి దివ్యప్రాణాహుతి ద్వారా తీర్చిదిద్ది అందించాడని అన్నారు. ఈ కార్యక్రమంలో అనేక మంది పాల్గొని ధ్యాన సాధన చేసారు.

*(Contd. from Page No.2)*

exclusive political leader who is always in reach to the comman man and the Govt schemes are in reach to the poor and deserving ones. The sahaj Marg way of meditation is the only way which can mould the personality of a human and lead him to a higher level. The Mission, Master and methods which cannot mould a human being for the better have something to ponder over. **Raja Sri Sujaya Krishna Ranga Rao garu said that he has a lot of acquantances who were in Sahaj Marg and thus came to know about its significance which lies in creating better human being in the society which is a requisite.**

A society filled with healthy and spiritually wealthy people with impeccable character is what he expects to in the future. he appreciated the organisers. Later Raja Sri Sujaya Krishna Ranga Rao garu was felicitated with a momento by Sri S.R. Murthy. Our Mission Centre-in-charge for Bobbili Dr. Sri S. govinda Rao garu (Director of Sri Raja RSRK Ranga Rao College) and his better half Smt.Ushasri Govinda Rao (Abhyasi) were felicitated and appreciated by Sri Murthy garu, for making the function a grand success.

**Most importantly due to the dedicated efforts of Sri M. Ramesh and Smt. Sunitha Singh** were appreciated for their organising and co-ordinating capabilities and also in inducting more than 70 Abhyasis / Volunteers, who congregated on the auspicious occasion which shows the way in which our Mission has grown by leaps and bounds and also reflects the discipline instilled in them on this note, **Sri S.R. Murthy garu presented the "SERVICE MEMENTO" to Sri M. Ramesh which is given to the one with the most selfless services rendered to the Mission.** Special thanks always goes to Sri Dhanunjaya Singh (Husband of Smt. Sunitha Singh) who has moniter the arrangements. Smt. Bala Bharathi has welcome the gathering and Sri M. Ramesh has given the vote of thanks to one and all.



THE INVITATION OF THE INAUGURAL FUNCTION TO THE PUBLIC




NOIDA CENTRE ABHYASI L. RAJ - SRI ERUKUNAIDU (BOBBILI) IN HIS LATE 70'S NARRATING HIS EXPERIENCE IN MEDITATION




OUR HYD. KUKATPALLI CENTRE ABHYASI SRI K. RAVIKUMAR NARRATING HIS EXPERIENCE IN SADHANA




MAIN ENTRANCE OF VENUE




FIRST SATSANG ON 5TH FEB. EVENING BY SMT. JAYA MURTHY




SATSANG ON 6TH FEB. BY SRI S.R. MURTHY



ASPIRANTS ATTENDED FOR MEDITATION CAMP



ASPIRANTS ON MEDITATION CLASS



THE KEY PERSONS SRI DHANUNJAYA SINGH & SMT. SUNEETHA SINGH
SRI M.RAMESH & SMT. KUSUMA WITH SRI VARMA & SRI S.R. MURTHY



THE ORGANISING COMMITTEE WITH THE CHAIRMAN
SRI VADDADHI LAKSHMANARAO



THE MISSION ORGANISERS OF ANDHRA PRADESH



THE VOLUNTEERS OF BOBBILI WITH SMT. JAYA MURTHY



THE SERVICE MOMENTO OF THE MISSION TO SRI M. RAMESH BY
SRI S.R. MURTHY & SMT. SUNITHA SINGH ALSO PRESENT



THE CENTRE INCHARGE OF OUR MISSION DR. S. GOVINDA RAO
AND SMT. USHASRI RAO IS FECILITATED BY SRI S.R. MURTHY